తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
18 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# ఇకసుల్తానాబాద్ సుందర పట్టణం

✧ పూసాల రోడ్డు ఐబి చౌరస్తాల ఆధునీకరణ

✧ ముందు చూపుతోనే పట్టణానికి కోట్లాది నిధులు..!

✧ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు..



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :** పట్టణానికి నూతన శోభ తీసుకువచ్చేందుకు, నిధులు మంజూరు చేసి, సుల్తానాబాద్ పట్టణాన్ని ముందు చూపుతోనే సుందరంగా తీర్చిదిద్దు తున్నానని, అందులో భాగంగానే ఆధునీకీకరణ పనులు చేపట్టడం జరిగిందని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలోపూర్తి చేస్తామని  అవసరమైన నిధులను సమకూర్చి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో నూతనంగా రూ. 65 లక్షల తో చేపట్టిన గదుల నిర్మాణము తో పాటు, సుల్తానాబాద్ నుండి పూసాల రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు పరిశీలించిన అనంతరం మాట్లా డుతూ ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు పేర్కొన్నారు.ఐబి చౌరస్తా లో ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో నూతనంగా గదులను నిర్మిస్తున్నా మని అన్నారు. కొత్త గదుల నిర్మాణ పనులను పరిశీలించారు, గదుల నిర్మాణం పూర్తయిన తర్వా త ముందున్న దుకాణాలను కూల్చివేయాలని అధి కారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సుల్తా నాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడం లో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరిం చి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్, శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, సాయిరి మహేందర్,పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్,వ ండల అధ్యక్షులు చిలుక సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత, దన్నాయక్ దామోదర్ రావు, అమిరిశెట్టి రాజలింగం తిరుపతి, కుమార్ కిషోర్, రహీం,రఫిక్, దున్నపోతుల మధు, చింతల రాజు,తొర్రి కొండ ప్రభాకర్, పొన్నం చంద్రయ్య గౌడ్,న్యాతరి దేవేందర్, అంతటి లక్ష్మణ్, తోపాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





## ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ప్రధాని మోదీని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రధాని మోదీకి మంత్రి శ్రీధర్ బాబు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. దేశ సేవలో ప్రధాని మోదీ మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో జీవించాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు  ఆకాంక్షించారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలి



10లో

## పెద్దపల్లి నియోజకవర్గలో హై లెవల్ బ్రిడ్జి  పనులకు రూ 5 కోట్లు మంజూరు

○ మండలాల వారిగా అభివృద్ధి శ్రీకారం

○ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :** పెద్దపల్లి నియోజవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్,జూలపల్లి,ఎలిగేడు,సుల్తానాబా ద్ మరియు పెద్దపల్లి మండలాలలో నూతన రోడ్ల నిర్మాణాలకు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 5 కోట్లు హై లెవల్ బ్రిడ్జి లు మంజూరు చేపించడం జరిగిందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు  ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసు కురావడానికి అహర్నిశలు కష్టపడుతున్నా మని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి మరియు సంక్షేమం అని గుర్తుచేశారు. జిల్లా కేంద్రానికి సులభంగా ప్రయాణం చేయడానికి రహదారుల, హై లెవల్ బ్రిడ్జి నూతన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామాల నుండి మండలాలకు అలాగే మండలాల నుండి జిల్లా కేంద్రానికి సులభంగా ప్రయాణం చేయడానికి గొప్ప ప్రణాళికలు రూపొందించి ఆ రోడ్డు మార్గాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని అలాగే వాటి నిర్మాణాలలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన తప్పిదాలను చేయకుండా వాటిని పునరావృతం చేయకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని గుర్తు చేశారు. పెద్దపల్లి నియోజకవర్గానికి తాను శాసనసభ్యుడుగా ఉన్నంత కాలం నిధులు మంజూరు విషయంలో రాజీ పడేది లేదని తెలిపారు. మన రోడ్లను మనమే పరిశు భ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు వివరించారు. రూ. 5 కోట్లు పెద్దపల్లి నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కి మరియు జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (ROADS) DEPARTMENT



Total
Grand Total

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

N.SRIDHAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

## జనంసాక్షి ఎఫెక్ట్

### చెట్టు కొమ్మల తొలగింపు!



**రాయికల్ సెప్టెంబర్ 17(జనంసాక్షి ):** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ ప్రధాన రహదారి ఏటీఎం సమీపంలో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలు తొలగించారు.ఈ నెల 14న జనం సాక్షి దినపత్రికలో చెట్టు కొమ్మ లకు చిక్కిన విద్యుత్ తీగలు శీర్షికన ప్రచురితమైన కథనానికి బుధవారం విద్యుత్ శాఖ అధికారులు స్పందించి చెట్టు కొమ్మలు తొలగించారు. సమస్య పరిష్కాం˘మవడంతో ప్రజలు, వాహనదారులు అధికారులు తీసుకున్న చర్యకు కృతజ్ఞతలు తెలిపారు.



చెట్టు కొమ్మలకు చిక్కిన విద్యుత్ తీగలు

ప్రమాద భయం

రాయికల్ సెప్టెంబర్ 13(జనం సాక్షి):రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ ప్రధాన రహదారి ఏటీఎం సమీపంలో విద్యుత్ తీగలు చెట్టు కొమ్మలకు తగులుతూ ఉండటంతో ప్రమాద భయం నెలకొంది. వర్షాకాలం కారణంగా గాలి వానలకు చెట్టు కొమ్మలు విరిగిపడితే విద్యుత్ తీగలు తెగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ మార్గంలో రెండు ప్రైవేట్ పాఠశా లలు ఉండటంతో విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. విద్యు త్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించిన గ్రామస్తులు, ప్రమాదకరంగా వేలాడుతున్న తీగలను వెంటనే తొలగించి సరిచేయాలని కోరుతున్నారు.

జనంసాక్షి
14 Sep 2025 - Page 2
https://epaper.janamsakshi.org/clip/394948

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చొప్పదండి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**మండలంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న చొప్పదండి మండల ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న దర్శనానికి ప్రయాణ భారం తగ్గుతుందన్నారు. ఇట్టి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి మండల కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ పథకాలు



**చొప్పదండి ,సెప్టెంబర్ 17( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ ఆవరణలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండా ఎమ్మెల్యే ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టించడంతో పండగ వాతావరణం నెలకొందన్నారు. మండలంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 50 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు మంజూరు చేయబడిందని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రోడ్లు భవనాల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చేతి రాతలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన చొప్పదండి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని చెట్టుపెల్లి సింధును ప్రత్యేకంగా అభినందించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన చొప్పదండి విద్యార్థులు

**చొప్పదండి ,సెప్టెంబర్ 17 (జనం సాక్షి ):** ఉత్తరప్రదేశ్లో నవంబర్లో జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు చొప్పదండి కి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు కరీంనగర్ జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి శ్రీ గాద సంతోష్ తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో అసోసియేషన్ పోటీలలో కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల ప్రాంతనికి చెందిన విద్యార్థులు 6 గోల్డ్, 6 సిల్వర్ , 8 కాంస్య మెడల్స్ సాధించారని పేర్కొన్నారు. జాతీయస్థాయి పోటీలకు మన్విత్, స్నికిత, హీథి పవార్ , అంజలి , రమ్య , హైమవతి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి శ్రీ హరి , కోశాధికారి గాందే సంతోష్ , కరీంనగర్ జిల్లా కోచ్ లు సతీష్ , రాజేందర్ , కిరణ్ , లహరి , శ్రీజ , నాగమణి అభినందించారు.



## మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

### అదన కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ



**గోదావరిఖని, జనంసాక్షి :**స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అండ్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు .ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి పొందిన రోజుని పురస్కరించుకొని ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. అన్నారు. కేంద్ర గృహనిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , త్రాగునీరు పారిశుధ్య శాఖ, జల్ శక్తి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం స్వచ్ఛోత్సవ్ అనే థీమ్ తో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని బుధవారం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు వారాల పాటు పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు ప్రత్యేక శ్రద్దతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇల్లు , వాడ , ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు . ఈ సంధర్భంగా స్వచ్ఛత హీ సేవ లో పాల్గొనడం తో పాటు తాము స్వచ్ఛందంగా మరో వంద మందికి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తామని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాలయంలో పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు . మున్సిపల్ అధికారులు , సిబ్బంది ,మెప్మా సిబ్బంది , స్వశక్తి మహిళలు ర్యాలీ గా గోదావరి ఖని చౌరస్తా కు చేరుకున్నారు , చౌరస్తాలో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## కాళీ బిందెలతో గ్రామపంచాయతీ ఎదుట మహిళల నిరాసన



**రాయికల్ సెప్టెంబర్ 17(జనం సాక్షి ):**ఓవైపు15 రోజులుగా నల్లా నీరు రావడం లేదు. బిందెలతో ఆందోళనకు దిగిన మహిళలు! వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. దీంతో ఎక్కడ చూసిన నీటి నిల్వలే కానీ ఓ గ్రామంలోని మహిళలకు బిందెడు నీళ్లు కరువు.. దీనితో కడుపు మండి గ్రామ మహిళలు రోడ్డుక్కారు. ఈ సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే15 రోజుల నుండి త్రాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పట్టించుకునే నాధుడే కరువయ్యారని మహిళలు బిందెలతో ఆందోళనకు దిగారు. బుధవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిందెలతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ౌ%.15 రోజులుగా నల్లా నీరు రాకపోవడంతో దగ్గరలో ఉన్న వ్యవసాయ బావులు, వాడుకలలో లేని చేత బావులు నుండి నీరు తెచ్చుకొని త్రాగడంతో విష జ్వరాలు వస్తున్నాయని, అధికారులకు నాయకులకు పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని,నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిపై నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అధికారులు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బిందెలను రోడ్డుపై కొట్టి లొల్లి చేశారు. వెంటనే అధికారులు,నాయకులు స్పందించి త్రాగునీరు అందించాలని,లేనిచో గంటల తరబడి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

## విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక



**గంభీరావుపేట సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజువిద్యుత్ సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా సిరిసిల్ల పరిధిలో ఉన్న గంభీరావుపేట వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండలాల చెందిన విద్యుత్ సమస్యలపై విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక గంభీరావుపేట షాదిఖానలో నిర్వహించారు వినియోగదారుల ద్వారా సమస్యలను స్వీకరించారు ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా ఎరుకల నారాయణ, సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మర్రిపల్లి రాజా గౌడ్ వినియోగదాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వారంలోగా పరిష్కారం చేస్తామని వినియోగదారులకు చెప్పడం జరిగింది వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్య వేదికపై వచ్చిన దరఖాస్తులు ఐదు దరఖాస్తులు వచ్చాయని చెప్పడం జరిగింది , వినియోగదారుల నుండి వచ్చిన దరఖాస్తులపై వారంలోగా పరిష్కారం దొరుకుతుందని చెప్పారు,నిజామాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, కె.బి. ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్లా మరియు జగిత్యాల జిల్లాల పరిధిలోని హెచ్.టి. మరియు ఎల్.టి. వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ విద్యుత్ సరఫరాలో ఎలాంటి సేవా లోపం ఉన్న ఫోరమునకు ఫిర్యాదు చేయవచ్చును. నాని ఫిర్యాదును వ్రాత పూర్వకముగా, సర్వీసు కనెక్షన్ నెంబర్ మరియు మీ యొక్క పూర్తి చిరునామాతో పోస్టు ద్వారా గాని, మెయిల్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని, వాట్సప్ గాని, పై ఆఫీసుకు పంపినచో ఫిర్యాదు చేయడానికై ఎలాంటి రుసుములు చెల్లించనక్కరలేదు అని తెలిపారు ఫిర్యాదు చేయుటకు వకీలు అడ్వకేటును కూడా పెట్టవలసిన అవసరములేదు. ఫిర్యాదుదారుల నుంచి మరింత వివరములు తెలుసుకొనుటకు అవసరమైన యెడల ఫోరం సభ్యులు మీ వద్దకే వచ్చి సమస్యల పరిష్కారానికి కావలసిన వివరములు సేకరించెదరు. అని తెలిపారు మరి ముఖ్యంగాసమస్యలు విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చు అంతరాయములు,విద్యుత్ హెచ్చు తగ్గు సమస్యలు. విద్యుత్ మీటరు సమస్యలు విద్యుత్ మీటరు ఎక్కువగా తిరుగుట ఆగిపోవుట (స్పిక్), కాలిపోవుట.విద్యుత్ బిల్లులోని సమస్యలు- ఎక్కువ బిల్లులు వచ్చుట.క్రొత్త సర్వీసులు గాని అదనపు లోడు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యము,డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు- ఓవర్ లోడ్, కాలిపోవుట, తరలించుట.విద్యుత్ బిల్లులో పేరు మార్చుటకు, ఎల్.టి. కేటగిరిమార్చుటకు, ఫేజ్ మార్చుటకు,విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇతర సమస్యలు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గంభీరావుపేట ముస్తాబాద్ వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట మండలాలకు సంబంధించిన ఏవోలు, సెస్ డైరెక్టర్ నారాయణరావు లైన్మెన్లు హెల్పర్రు వినియోగదారులు రైతులు పాల్గొన్నారు

## రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు , సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని కావున తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చొరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం, 2025" వేడుకలు ఘనంగా నిర్వహించాలని వచ్చిన సూచనల మేరకు, సింగరేణి వ్యాప్తంగా ఘనంగానిర్వహించటం జరిగింది.ఇందులో భాగంగా బుధవారం ఆర్జీ.1 ఏరియా జిఎం కార్యాలయం నందు "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం – 2025" నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఆర్.జి. 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ హాజరు అయి జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం, తెలంగాణా రాష్ట్ర గీతం సామూహికంగా అలపించటం జరిగింది. ఈ సందర్బంగా జిఎం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న రాగ హైదరాబాద్ సంస్థానంలో 1948 సెప్టెంబర్ 17 న దాదాపు ఒక సంవత్సరం తర్వాత మువ్వెన్నెల జెండా ఎగిరందని, తెలంగాణ ప్రజలకు ఈ రోజు ప్రత్యేకం, తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న దినం సెప్టెంబర్ 17 రోజును తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా చేసుకోవటం జరు గుతుంది. ఎన్నో పోరాటాల నడుమ నిజాం సర్కారుకు ఎదురొడ్డి ఎన్నో ప్రాణత్యాగాల తర్వాత సాదించుకున్న సాయుద పోరాట ఫలితమని, భారత స్వాతంత్యం కోసం అన్ని వర్గాలు వారి వారి మార్గాల్లో పోరాటాలు చేశారన్నారు. అలాగే నిజాం సంస్థానం ఆదీనం నుండి



పలు పోరాటాల ద్వారా స్వేచ్ఛ పొందిన తెలంగాణ ప్రాంతం తదనంతరం ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకున్నప్పుడే పూర్వీకుల త్యాగాలను సార్ధకత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎఐటియుసి ప్రతినిది రాజు, ఎజియం ఐఇడి ఆంజనేయులు, క్వాలిటి అధికారిబ్రహ్మాజీ, సెక్యురిటి అధికారి వీరా రెడ్డి, డిజీ.ఎం సర్వే జి.ఎల్. రాజు, పర్చేస్ అధికారి బీమా, ఆడిట్ అధికారి మోహన్ రావు, డివైపియం వేణు, సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రావణ్ కుమార్,మల్లిఖార్జున్ యాదవ్, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ప్రధాని మోదీ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** భారత ప్రధాని నరేంద్ర మోది ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, దురుశెట్టి సంపత్ ల ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ వైశ్య భవన్లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు, మోడీ అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. దాదాపు 75 యూనిట్ల రక్తదానాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఈ సందర్భంగా అందించారు. ఇట్టి రక్తదాన శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సాధారణ వ్యక్తిగా ప్రయాణం మొదలుపెట్టిన మోడీ దేశ అత్యుత్తమ పదవిని చేపట్టి ఎన్నో రికార్డులు సృష్టించారని తెలిపారు. ముఖ్యంగా ప్రధాని మోదీ 2014, 2019, 2024 లో మూడు వరస లోక్ సభ ఎన్నికల్లో సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్ర సృష్టించారన్నారు. ఈ విజయం మోడీని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీతో సమానంగా నిలిపిందని తెలిపారు. ముఖ్యంగా 2025 జూలై 24 నాటికి ప్రధాని మోదీ 4078 రోజులు నిరంతరంగా పదవిలో ఉండి ఇందిరాగాంధీ 4077 రోజుల రికార్డును బ్రేక్ చేశారని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి మోదీ అంతర్జాతీయంగా అత్యధికంగా గౌరవాలు పొందిన భారత ప్రధానిగా రికార్డు సృష్టించారని, ఇప్పటి వరకు 18 దేశాలు మోదీ కి ఆయా దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను అందించాయన్నారు. ఇలాంటి పురస్కారాలు ఇంతకుముందు ఏ ప్రధానికి దేశంలో దక్కలేదని ఇది కూడా ఒక రికార్డు లాంటిదేనన్నారు. ప్రధాని మోదీ గొప్ప దేశభక్తుడు, నిరంతరం దేశం కోసమే ఆలోచన చేస్తూ, భారతదేశ దిశ దశ ను మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి అనేక సాహసోపేత , సాహస నిర్ణయాలు తీసుకొని ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, సేవా పక్వాడ కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా పక్వాడ కో కన్వీనర్ దురుశెట్టి సంపత్ , నాయకులు దూబల శ్రీనివాస్, ఎన్నం ప్రకాష్ , అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, పట్టణ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల సాధన లక్ష్యంగా పనిచేయాలి




**రాజన్న సిరిసిల్ల బ్యూరో. సెప్టెంబర్ 17 (జనం సాక్షి).** తెలంగాణ సాయుధ పోరాటంలో పీడిత ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ. స్కైలాబ్ బాబు అన్నారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ముగింపు సమావేశంలో స్కైలాబ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటాలలో కమ్యూనిస్టు నాయకులు చేసిన త్యాగాలు మరువలేని వాని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామానికి చెందిన బద్దం ఎల్లారెడ్డి, సిరిసిల్ల పట్టణానికి చెందిన అమృతలాల్ శుక్లా, తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డిభూపతి రెడ్డి, కొనరావుపేట మండలం మల్కాపేట్ గ్రామానికి చెందిన కర్రోళ్ళ నరసయ్య తో పాటు చందుర్తి మండలంబొండ్ బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం తిరుపతి రెడ్డి సోదరులతో పాటు అనేకమంది విరోచితంగా ప్రజల కోసం పోరాడినట్లు తెలిపారు. సిరిసిల్ల ప్రాంత మట్టిలోనే పోరాడే స్వభావం ఉందని ఆ అమరవీరుల ఆశయ సాధన కోసం పనిచేయడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్, మల్లారపు అరుణ్, అన్నల్దాస్ గణేష్, ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, డాక్టర్ మిట్టపల్లి రాజమల్లు పలువురు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేషన్ పల్లిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**ముత్తారం సెప్టెంబర్ 27 (జనంసాక్షి)**ముక్కోటి దేవతలకు ఆదిగురువు,సకల సృష్టికి ఆది పురుషుడు భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.మండల నాయకులు విశ్వ కర్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్సు కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలను చేశారన్నారు.దేవతలచే పూజలందు కొన్న భగవాన్ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని,సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు.అనంతరం జేండా అవిస్కరించి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సభ్యులు కాశివోజ్జుల శ్రీనివాస్,తిరుపతి,విజయ్,రాంపెల్లి రమేష్,శ్రీనివాస్,పంచాల వేంకట్ చారి, రామగిరి విష్ణుమూర్తి తోపాటు తదితరులు పాల్గొన్నారు,

## ఉపాధి హామీ కార్మికులకు బకాయిలు చెల్లించాలి సిపిఐ గుంటి వేణు



**ముస్తాబాద్ మండలం సెప్టెంబర్ 27 (జనం సాక్షి)**మద్దికుంట గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ దసరా బతుకమ్మల పండగలకు ఉపాధి హామీ కార్మికులు పస్తులు ఉండాల్సిందేనా ఉపాధి హామీ కార్మికులకు గత నాలుగు నెలలుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాలుగు నెలల బకాయిలు చెల్లించాలి అవి దాదాపుగా కోటి రూపాయల పైగానే బకాయిలు ఉన్నాయి ఉపాధి హామీల పని చేస్తున్న కార్మికులందరూ ఎస్సీ ఎస్టీ బీసీ పేద వర్గాలకు సంబంధించిన ప్రజలే ఉన్నారు. ఉపాధి హామీల పని చేస్తున్న కూలీలకు 15 రోజులు లోపుగా కూలి ఇవ్వాలని ఉపాధి హామీ చట్టం చెబుతున్నప్పటికీ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు గత నాలుగు నెలలుగా ఉపాధి హామీ నమ్ముకుని పనిచేస్తున్న పేదలకు కూలి చెల్లించకపోతే ఆ కుటుంబాలు దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్న విషయాన్ని పాలకులకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నది ఉపాధి హామీ చట్టమే వలసలు నివారించి పొట్ట ఆశ పెట్టుకున్న కార్మికులు నెలల తరబడి బకాయిలు రాకపోయేసరికి నిరాశకు గురైన పరిస్థితి కనిపిస్తా ఉంది. నువ్వంటేనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని వెంటనే బకాయిలను చెల్లించి ఉపాధి కార్మికులను ఆదుకోవాలని సిపిఐ గుంటి వేణు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఓ సాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్ ,రాజేందర్, కమలాకర్ ,బాలయ్య, బాలమల్లు చంద్రశేఖర్, కార్మిక, కర్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆర్జీ-2 డివిజన్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. బుధవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇంచార్జీ జీఎం మాలోత్ రాముడు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందిన రోజుయని గుర్తు చేశారు. 1948 సెప్టెంబర్ 17వ తేదిన హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడం జరిగిందని తెలిపారు. ఈ పోరాటంలో అనేక మంది ఉద్యమకారులు తమ ప్రాణాలను కోల్పోయారని వారందరికి నివాళుల్పరించాలని తెలిపారు. నిజాం పాలను నుండి విముక్తి కొరకు అనేక పోరాటాలు జరిగాయని, రజాకార్లకు వ్యతిరేకంగా ప్రతి గ్రామంలోని ప్రజలు ఉద్యమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనెల్) పీ. అరవింద్‌రావు, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం (సివిల్) ధనుంజయ, పర్యావరణ అధికారి కొత్తూర్ సురేష్ బాబు, ఎస్టేట్ అధికారి జే. సునీత, ఐటీ మేనేజర్ ఆశ్వినీ, ఎస్ఎస్ఓ ఎస్. సాధన్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీ సీహెచ్. మహేందర్, జీఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఆర్జీ-2 ఏరియా ఇంచార్జీ జీఎం మాలోత్ రాముడు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** : మన చుట్టు పరిసరాలను, కార్యాలయాల్లోగానీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్జీ-2 ఏరియా ఇంచార్జీ జీఎం మాలోత్ రాముడు ఉద్యోగులకు సూచించారు. బుధవారం సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి 30 వరకు అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమములో భాగంగా జీఎం కార్యాలయ ఉద్యోగులకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 అవగాహన కల్పిస్తూ స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెప్టెంబర్ 16 నుండి 30 సెప్టెంబర్ తేదీ వరకు శుభ్రపరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించడం, సరియైన పద్ధతులలో రికార్డులను భదపరచడం, క్లీనింగ్ చేసి భద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, 02 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ తేది వరకు గుర్తించబడిన టార్గెట్‌లను పూర్తి చేయలన్నారు. క్లీనింగ్ ముందు, తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనెల్) పీ. అరవిం ద్‌రావు, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం (సివిల్) ధనుంజయ, పర్యావరణ అధికారి కొత్తూర్ సురేష్ బాబు, ఎస్టేట్ అధికారి జే. సునీత, ఐటీ మేనేజర్ ఆశ్వినీ, ఎస్ఎస్ఓ ఎస్. సాధన్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీ సీహెచ్. మహేందర్, జీఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం



**ముస్తాబాద్ సెప్టెంబరు 17 (జనం సాక్షి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందరబంగా మాట్లాడుతూ ఆపరేషన్ పోలో కింద, సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేశారు. ఈ ఆపరేషన్ 1948లో సెప్టెంబర్ 17న పూర్తయింది. నేడు దాని వార్షికోత్సవం. భారత దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని ఏకం చేయడం అత్యంత సవాలుగా ఉన్న సమయం షేర్ చేయండిఆపరేషన్ పోలో కింద, సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేశారు. ఈ ఆపరేషన్ 1948లో సెప్టెంబర్ 17న పూర్తయింది. నేడు దాని వార్షికోత్సవం. భారత దేశ స్వాతం త్ర్యం అనంతరం దేశాన్ని ఏకం చేయడం అత్యంత సవాలుగా ఉన్న సమయం. వందలాది రాచరిక సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయాల్సి వచ్చింది. హైదరాబాద్ రాష్ట్రం ఒక సంక్లిష్టమైన సమస్యగా మారింది, ఇక్కడ నిజాం ఆశయాలు, మతపరమైన ఉన్మాదం ఆందోళన రేకెత్తించాయి. ఆపరేషన్ పోలో, దీనిని పోలీస్ యాక్షన్ అని కూడా పిలుస్తారు.ఇది సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక అడుగు. ఈ ఆపరేషన్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసింది. ఈ ఆపరేషన్ సైనిక విజయానికి ఉదాహరణ మాత్రమే కాదు, పటేల్ దృఢ సంకల్పం. వ్యూహాత్మక దూరదృష్టికి చిహ్నం కూడా. ఆపరేషన్ పోలో మూలాలు భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు నాటివి. 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు, బ్రిటిష్ ఇండియాలో 565 రాచరిక రాష్ట్రాలు ఉండేవి. వాటికి భారతదేశంలో లేదా పాకిస్తాన్‌లో చేరడం లేదా స్వతంత్రంగా ఉండటం అనే ఎంపిక ఉండేది. దక్షిణ భారతదేశంలో ఉన్న హైదరాబాద్, విస్తీర్ణంలో ఆస్ట్రేలియా అంత పెద్దది. ఆ సమయంలో ప్రపంచంలోని అత్యంత ధనవంతులలో ఒకరైన నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ దీనిని పాలించాడు. అతను భారతదేశంలో చేరడానికి నిరాకరించాడు. అతను స్వతంత్రంగా ఉండాలని లేదా పాకిస్తాన్‌లో చేరాలని కోరుకున్నాడు. అయితే, హైదరాబాద్ భౌగోళిక పరంగా భారతదేశం నడిబొడ్డున ఉంది. దీంతో పటేల్ భారతదేశ గుండెలో శస్త్రచికిత్స ద్వారా తొలగించాల్సిన పుండుగా దీన్ని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్జీ-2 ఏరియా ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏజియం సుజన్ మెహరా



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** : సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఇంజనీర్‌గా బుధవారం ఏజీఎం సుజన్ మోహరా బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఇంచార్జీ జీఎం ఎం. రాముడు, ఇతర అధికారులకు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటివల ఆయన బదిలీపై రాగా ఇంచార్జీ ఏజీఎం విధులు నిర్వహించారని, ఈ రోజు పూర్తి బాధ్యతలను స్వీకరించినట్లు ఇంచార్జీ జీఎం రాముడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి ఎన్. సంతోష్ కుమార్, డీజీఎం (ఐఈడీ) , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదిన సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు సన్మానం



**కమ్మర్పల్లి17సెప్టెంబర్(జనంసాక్షి)**దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినని పురస్కరించుకొని బుధవారం రోజున గుడ్ల నవీన్ దేశాయ్ కమ్మర్పల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు శాలువాతో సన్మానించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుడ్ల నవీన్ దేశాయ్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా 11 సంవత్సరాల సుస్థిర పరిపాలన కొనసాగిస్తున్న దేశ అన్ని రంగలలో అభివృద్ధి పదంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా భగవంతుని కోరుకుంటున్నానని. ప్రపంచంలోనే భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్న మహా గొప్ప నాయకుడని కొనియాడారు. దేశంలోని ప్రతి ఒక పౌరుడు దేశం నాకేమిచ్చిందని కాకుండా దేశానికి మనమేమి ఇవ్వగలుగుతామనే స్ఫూర్తితో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సేవలు ఎంతో గొప్పవని తన వంతుగా వారిని శాలువాతో సత్కరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగా జమున, మాజీ ఎంపిటిసి మైలారం సుధాకర్,కొరటికంటి నరేందర్,సంతోష్, రామాంజనేయులు,నవీన్, ఉదయ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణం 9 వ వార్డుకి చెందిన కల్కినగర్ వాసులు తమ వార్డులో రోడ్డు, డ్రైనేజీ, త్రాగు నీరు, ఇతర సమస్యల పరిష్కారం కోసం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డితో బుధవారం మాట్లాడటం జరిగింది. అనంతరం విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం ఆహ్వానం మేరకు దేవునిపల్లి గ్రామంలో సంఘ భవనంలో జండా ఆవిష్కరించి, అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అంతేకాకుండా ప్రియతమ నాయకుడు, భారత ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన సందర్భంగా తాడ్వాయి మండల కేంద్రంలో శబరి మాతా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డిఅదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి నియోజక వర్గంలో నిర్వహించిన తిరంగా యాత్ర ను జండా ఊపి ర్యాలిని ప్రారంభించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో గత నెల వరద బీభత్సం వల్ల నష్టపోయిన విద్యార్థులకు గిఫ్ట్ ఏ నోట్ బుక్ పేరిట జమ చేసిన నోటు పుస్తకాలు, పెన్నులు, ఇతర సామగ్రి నీ వరద బాధిత ప్రాంతాల్లో విద్యార్థులకు పంపిణీ చేయడానికి వెళ్ళే వాహనాన్ని జండా ఊపి ప్రారంభించిన కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి 75వ జన్మదిన సందర్భంగా బీజేపీ రక్తదాన శిబిరంలో రక్త దానం చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

# గోదావరిఖనిలో తెలంగాణ విమోచన దినోత్సవం



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక ప్రధాన చౌరస్తాలో బిజెపి జండా గద్ద వద్ద భారతీయ జనతా పార్టీ లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తొలి దశ తెలంగాణ ఉద్యమ నాయకులు మేరుగు హనుమంతు గౌడ్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి గారు మరియు ముఖ్య అతిథి హనుమంత గౌడ్ గారు మరియు సేవా అభియాన్ నియోజకవర్గ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ కుమార్ లు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం పేరుతో నిర్వహిస్తూ తెలంగాణ చరిత్రను కాంగ్రెస్ పార్టీ వక్రీకరిస్తుందని, ఇది హేయమైన చర్య అని ఆపరేషన్ పోలో పేరుతో సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నిరంకుశత్వ పాలనను మెడలు వంచిన రోజుగా తెలంగాణ విమోచన దినోత్సవం గానే అధికారికంగా జరపాలని భారతీయ జనతా పార్టీ నుండి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా నాయకులు క్యాతం వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, బిజెపి మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, అయితే పవన్ దళిత మోర్చా నాయకులు మచ్చ విశ్వాస్, మాదరబోయిన రాకేష్, కన్నూరి భాస్కర్, కోడూరి రమేష్, తడగొండ నరసయ్య, సిరిశెట్టి మల్లేష్, బండారి శ్యామ్ పటేల్,ఇరుగురాల శివ కుమార్ పంగ రవి, మామిడి వీరేశం బుంగ మహేష్, అందెరాజ్ సాయి పవన్, ఈర్ల శంకర్, మురళి, అభి గౌడ్, మామిడి వీరేశం, బొడ్డుపల్లి రంజిత్, బంగారి సునీల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం




**రామగుండం, జనంసాక్షి :**ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్ ఆధ్వర్యంలో అంతర్గాం మండల ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ దేశవ్యాప్తంగా సేవా పక్వాడ్ కార్యక్రమాన్ని తీసుకొని 15 రోజుల పాటు వివిధ రూపాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది అన్నారు. రక్తదానం వంటి శ్రేష్ఠమైన సేవా కార్యక్రమాల ద్వారా మోడీ గారి పుట్టినరోజు అర్థవంతంగా ప్రజలకు ఉపయోగకరంగా మారుతుంది అని తెలిపారు.... ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండి దేశాభివృద్ధి, ప్రజాసేవలో మరింత ముందుకి కొనసాగాలని కోరారు. వారి జన్మదినం సందర్భంగా ఈ శిబిరంలో 100 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నావ న్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నామన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రోత్సాహం అందించేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని ఫ్రూట్ మరియు ఎగ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ,మామిడి వీరేశం,బాలసాని సత్యం గౌడ్, లైయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. ఎల్లప్ప, మెంబెర్స్ ఎం సారయ్య,ఎం రాజేంద్ర కుమార్,కే రాజేందర్, డి ఆంజనేయులు జీ రాజు,టీ చక్రవర్తి బిజెపి నాయకులు జక్కుల పద్మ, దండు సాయి పవన్, గొల్లూరి పురుషోత్తం, మాడ ప్రభాకర్ రెడ్డి, కొల్లూరి లక్ష్మణ్, బొబ్బిలి రాము, తీగుట్ల నవీన్, ఉప్పులేటి దయాకర్, అనిల్ నాయక్, మీడివెల్లి అంజి, మీడివెల్లి రాజు, దుంపేటి రాజు, పవన్, వాసు, రమేష్, బొడ్డు అనిల్, బొడ్డు సాయి, బండి మహేష్, నామాల అరవింద్, రాజవేణి వంశీ, దువాసి సాయి, వినోద్ శ్రీనివాస్,బుంగ మహేష్, తోట శ్రీను, అరుముల్లా శ్యామ్, శ్రీకాంత్ ల తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గున్నారు.

## ముత్తారంలో పీఎం నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**ముత్తారం సెప్టెంబర్ 17(జనంసాక్షి):** ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బుధవారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ గద్దె వద్ద కేక్ కట్ చేసి నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అరటి పండ్లను పంపిణి చేసారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని. మరోసారి పిఎంగా అధికారం లో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిరుదు గట్టయ్య,నాయకులు పెయ్యాల కుమార్,ఎర్రబెల్లి హరీష్ రావు,ఐద రమేష్,దేవునూరి కొమురయ్య,దాసరి ప్రశాంత్ గౌడ్,ఎర్రం సదయ్య, బియ్యని శ్రీనివాస్, పరికిపాండ్ల తోపాటు తదితరులు పాల్గొన్నారు



## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మల, శాసనసభ వ్యవ హారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రా మానికి చెందిన కావటి రవితేజ కి రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. రవితేజ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రెండు లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మహేందర్ యాదవ్ వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా దేశ ప్రధాని జన్మదినం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ లో భారత దేశ ప్రధాన మంత్రి దామోదర్ దాస్ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ బిజెపి మండల అధ్యక్షులు నాగేల్ల సాయికిరణ్, ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేష్, మండల ఉపాధ్యక్షులు రాము, హనుమాన్లు, వడ్ల బసవరాజ్, బిజెపి సీనియర్ నాయకులు పోచి గోండ, కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, లింగాపురం రవి, బిజెపి నాయకులు పండరి, శ్రావణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణ చేసినట్లు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,96 మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్ లను అందజేయడం జరిగింది. ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి, సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్,ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

# జమ్మికుంటలో స్వచ్ఛత హి సేవ భారీ ర్యాలీ

### ప్రజలు, యువకులు పారిశుధ్యంలో భాగస్వామ్యులు కావాలి



**జమ్మికుంట, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛత హీ సేవ మెగా ర్యాలీని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఈ నెల 17 నేటి నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజా సంఘాలను, భాగస్వామ్యం చేస్తూ పురాతన ఇనోవేటివ్ దేవాలయాలను, స్థలాలను క్లీన్ చేస్తామని ఇందుకు అందరూ భాగస్వాములు కావాలని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి జమ్మికుంట మున్సిపాలిటీని క్లీన్ సిటీగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైసతీష్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు మెప్మా ఆర్పిలు, పారిశుధ్య కార్మికులు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## రెడ్డిని సన్మానించిన డిసిసి చైర్మన్ కైలాస్ శ్రీనివాసరావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు వ్యవసాయ కమిషన్ చైర్మన్ గౌరవ కోదండరెడ్డి కామారెడ్డి విచ్చేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్మానించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస గుప్తా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, పండ్ల రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సయ్యద్ అన్వర్ అహ్మద్, కోయల్కర్ కన్నయ్య, రవీందర్ గౌడ్, లడ్డు, షేరు, ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్, రఫిక్, సర్వర్ ,సిద్ధికి, వైద్య కిష్టరావు, లక్క పత్తిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విమోచన దినోత్సవం నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమాల్లో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జండా ఆవిష్కరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ పటేల్ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం జాతీయ జండా ఆవిష్కరించిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి 75వ జన్మదిన సందర్భంగా కామారెడ్డి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్త దానం చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా దేశానికి ప్రధానిగా, అంతకు ముందు గుజరాత్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా ఎనలేని సేవలు చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడుతున్న మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఈ దేశానికి సేవ చేయాలని ఆయనతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్త దేశ సేవలో పునరంకితం కావాలని కోరడం జరిగింది. ఆయన జన్మదిన సందర్భంగా కామారెడ్డి బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తాన్ని ఇవ్వడం ఆనందంగా ఉందని, ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడటం సంతృప్తినిస్తుంది అని అన్నారు. రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి సమస్యలు ఉండవని అందరూ రక్తదానం చేయటానికి ముందుకి రావాలని విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్ 17 విలీనం కాదు, విమోచన కాదు, ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమే





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం వీరోచితంగా పోరాడి తమ అమూల్యమైన 4000 ప్రాణాలను బలి తీసుకున్న రోజు సెప్టెంబర్ 17 విలీనం కాదు, విమోచన కాదు, ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పి డి ఎస్ యు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను నివాళి అర్పించిన అనంతరం జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ భూస్వామ్య, రాచరిక బానిసత్వం పై తిరగబడి, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిందే వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని, మట్టి మనుషుల పోరాటం అది ఎట్టి మనుషుల ఆరాటం అది దొరల గడీల బానిసత్వం పై ఎక్కుపెట్టిన పోరాటం అది అని. నైజాం రజాకారుల మూకల జమీందారు ఆగడాలపై సాగించిన సమరం నైజాం ప్రభు భూస్వాముల జమీందారుల రక్షకుడు జమిందారులు వేల లక్షల ఎకరాల కబ్జాదారులు గ్రామీణ ప్రాంతాన్ని రైతాంగానే తమ గుప్పిట్లో పెట్టుకున్న ఆధిపత్యం సేలాయించిన ఫ్యూడల్ రాచరికపు పండగ నీడలో ప్రజలు నరక యాతన అనుభవించారని అన్నారు. జమీందారి విధానానికి వ్యతిరేకంగా సాగి మూడువేల గ్రామాన్ని బానిసత్వం నుంచి విముక్తి చేసి ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టి చాకిరిని రద్దుచేసి కవులు రైతులకు హక్కులు కల్పించింది. ఈ పోరాటంలో భూమి కోసం పోరాడి అమరుడు గా తొలి భాగంగా నిలిచిన వాడే బందగి. పేద ముస్లిం రైతు 1946లో తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం కావడానికి తొలి అమృతం పొందిన వాడు దొడ్డి కొమురయ్య అని. విసునూరి దేశముకు కాల్పుల్లో అమరుడైన భూమికోసం ఐలమ్మ కొడవలి పట్టి పోరాడి కడవెండుకి చెందిన ఎర్రం రెడ్డి కొండల్ రెడ్డి చాకలి యాదగిరి లాంటివారు ఎందరో అమరులు ప్రాణాలర్పించారని అన్నారు.అలాంటి పోరాటాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం,దేశంలో స్వాతంత్ర ఉద్యమాన్ని వక్రీకరించినట్లే హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించే కుటిలత్వానికి పూనుకున్నదని అన్నారు .నెహ్రూ పటేల్ మధ్య జరిగిన రాజీ ఒప్పందంతో పటేల్ సైన్యాలు సెప్టెంబర్ 17న తెలంగాణకు వచ్చేయని నెత్తురు సుఖ కారకుండా నిజాం లొంగిపోయాడని రాజభరణాలు ఇచ్చారని కమ్యూనిస్టు యోధులను నిజాం కంటే ఎక్కువ మందిని సైన్యాలు కాల్చి ప్రజలను హింసించి జైల్లో పంపించారని అన్నారు. సెప్టెంబర్ 17 విమోచనం కాదు విలీనం కాదు ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి సురేష్. జిల్లా నాయకులు ప్రవీణ్, శ్రీకాంత్, జైత్రాం, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం రక్తదాన శిబిరాన్నీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు హాజరయ్యారు.జాతీయ పథకాన్ని ఎగరవేసి,ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి రక్త దాన శిబిరాన్నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 15 రోజులుగా సేవ పక్షం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రక్త దాన శిబిరాన్నీ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.చిత్రలేఖనం, స్వచ్ భారత్ అభియాన్,హెల్త్ క్యాంపులు లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయటం జరుగుతుందన్నారు.నిజాం నియంతృత్వాన్ని ఎదిరించిన ఇక్కడి ప్రజల వీరత్వానికి, ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడవడంతో, భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.కేంద్రమే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.సెప్టెంబర్ 17 ప్రాధాన్యాన్ని తప్పుదారి పట్టించేలా గత ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ సమైక్యతా దినోత్సవంగా, ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా వేడుకలను అధికారికంగా నిర్వహించారన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు 130 మందికి పైగా రక్త దానం చేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,బిజెపి పట్టణ అర్బన్ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ,బుర్ర శేఖర్ గౌడ్, నాయకులు అల్లాడి రమేష్, ఎర్రం మహేష్,లింగంపల్లి శంకర్, బండ మల్లేశం,మార్త సత్తయ్య, రేగుల సంతోష్ బాబు,వెంకటేశ్వర రావు అన్నపూర్ణ,కృష్ణస్వామి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఎగరవేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంథని, (జనంసాక్షి) : ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంథని నియోజకవర్గ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గరలో గల కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, ఆర్టీవో మెంబర్ మంథని సురేష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, మంథని పట్టణ అధ్యక్షులు పోలు శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, డైరెక్టర్ రావికంటి సతీష్, అంకుస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పర్వవేణ మోహన్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, గోట్కారి కిషన్ జీ, అర్థం సదానందం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమాదేవి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్, ఆకుల శ్రీనివాస్, ఎల్లంకి వంశీ, లైసెట్టి రాజు, మాజీ కౌన్సిలర్లు నక్కా నాగేంద్ర శంకర్, వీకే రవి, శ్రీపతి బానయ్య, కుర్ర లింగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, మాదాసి పద్మ, దొరగొల్ల శ్రీనివాస్, రామ్ రాజశేఖర్, పాపారావు, పేరవేన లింగయ్య యాదవ్, మంథని సమ్మయ్య, అక్కపాక సదయ్య, మంథని శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాస్, ఐసాన్, సంపత్, కాజా, ఆరెల్లి వరుణ్, రంజిత్, ఎరుకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీ సంకల్పానికీ సెల్యూట్



నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం రైతు నగర్ గ్రామానికి చెందిన ముఖీమ్ కుమార్తె మాఫియా తరుమ్. ఈ అమ్మాయి చదువుతున్నది బాన్సువాడ పట్టణంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికల) లో కేవలం తొమ్మిదివ తరగతి మాత్రమే. ఈ పాప సంకల్పం మాత్రం ఒక గొప్ప పోలీస్ అధికారి కావాలన్నదే. తనకు తమ గ్రామానికి చెందిన రిటైర్డ్ డీసీపీ పాలేరు సత్యనారాయణ ఆదర్శమని, తాను ఇండియన్ ఆర్మీ లోకి వెళ్లాలన్నదే తన గోల్ అని, లేదంటే ఒక పోలీస్ అధికారి కావాలని ఉందని ఆ రిటైర్డ్ ఆఫీసర్ ని కలిసి తనకు తానే స్వయంగా తన గోల్ ని అందరికీ చెప్పే ప్రయత్నం చేసింది. తండ్రిని ఒప్పించి మరీ ఆ డ్రెస్ లోనే వచ్చి తానేం కాబోతుందో భవిష్యత్ లో చెప్పే ప్రయత్నం చేసింది. ఇదిలా ఉంటే ఆమె తండ్రి తనకు కూడా చిన్నప్పుడు అదే సంకల్పం ఉండేదని, తాను అన్నింట్లో సెలెక్ట్ అయ్యి, తరువాత యాక్సిడెంట్ జరిగి తన కాలు విరగడంతోతో ప్రయత్నం విరమించానని తన సంకల్పాన్ని తన బంగారు తల్లి సంకల్పంగా తీసుకొని నెరవేర్చాలను కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో మాఫియా తరుమ్ కు ఆల్ ద బెస్ట్ చెబుదాం.

## తెలంగాణ దినోత్సవ సందర్భంగా రెపరెపలాడిన మువ్వన్నల జెండా



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి) తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మువ్వ న్నెల జెండా రెపరెపలాడింది. భాజపా రాష్ట్ర నాయకుడు ప్రతాపరామకృష్ణ ఆధ్వర్యంలో పాత ఆంధ్ర బ్యాంకు స్థలంలో జెండా నెగరవేశారు. రాజన్న ఆలయంలో ఆలయ ఈవో రమాదేవి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ రాధాబాయి, డీఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ శేషాద్రి రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అర్బన్ తాసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, పట్టణ,రూరల్ పోలీస్ స్టేషన్లో సిఐలు పలు పార్టీల నాయకులు ఎగురవేశారు. దీంతోపాటు నియోజ కవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర పండుగ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివ రావు తెలంగాణ తల్లి చిత్రపటానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలను సమర్పించి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు మాట్లాడుతూ అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1948 వ సంవత్సరంలో సెప్టెంబర్ 17 వ తేదీన హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రంలో కలిసి భారతదేశంలో అంతర్భాగం అయిందన్నారు. సుదీర్ఘ కాలం పాటు సాగిన తెలంగాణ ప్రజా ఉద్యమం ఫలితంగా సకల జనులు కలిసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం 2014 వ సంవత్సరం జూన్ 2 వ తేదిన ఆవిర్భవించింది అన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం ముందడుగులో ఉందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పడటం వలన కలిగే ప్రయోజనాలు తెలంగాణ ప్రజలందరికీ ప్రజా పాలన ద్వారా సాకారం కావాలని ఆకాక్షించారు. నేటి విద్యార్థులు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని సాధికారత సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో శృతి, వైశాలి, రాజాంజలి బృందం తెలంగాణ గీతాలాపన చేసి, జై తెలంగాణ నినాదాలు చేశారు.విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శుభ్రమైన పాఠశాల - ఆరోగ్యకరమైన గ్రామం ర్యాలీ




బోధన్, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) : సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసర ఇండ్లలో పరిశుభ్రత గురించి వివరించారు. ఇంట్లో వెలువడిన చెత్తను పంచాయతీ బండిలో వేయాలని పాఠశాల పరిసరాలలో వేయకూడదని ఇంటింటికి తిరిగి చెప్పడం జరిగింది. సెలవు రోజులలో పాఠశాలలో కొంతమంది మందు తాగి సీసాలను ప్లాస్టిక్ బాటిల్ లను పాఠశాల పరిసరాలలో పడి వేస్తున్నారని, ఇది చాలా దుర్గంధాన్ని కలిగిస్తుందన్నారు. కొంతమంది గుట్కాలు, పాన్ మసాలాలు తిని గోడలపై ఉమ్మివేస్తున్నారని ఈ కారణంగా పాఠశాల పరిసరాలు రోజురోజుకు అపరిశుభ్రంగా మారుతున్నాయన్నారు. 280 మంది విద్యార్థులు గల పాఠశాలలో మధ్యాహ్న భోజనము అందించడము సవాలుగా మారిందని, పాఠశాల పరిసరాలు మురికిగా ఉంటే పాఠశాల విద్యార్థులకు ఏమైనా హానీ జరగవచ్చన్నారు. సాలూర గ్రామ యువకులు, గ్రామస్తులు, ఉద్యోగస్తులు, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఆలోచించి పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచటానికి తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజీమంజుష, ఉపాధ్యాయులు సంగీతరావు, అరుణ్ కుమార్, సంతోష్ యాదవ్, దండు రాజ్ కుమార్, విఠల్ కాంబ్లే, లింబగిరి జ్యోత్స్న, స్వర్ణ, అబ్బయ్య, విజయ్ కుమార్, లక్ష్మీ, విజయలక్ష్మి, సాయిలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పుట్ట మధు నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది




**ముత్తారం సెప్టెంబర్ 17(జనంసాక్షి )** మంథని అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించి పదవికి వన్నె తెచ్చిన మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు పైన నోరు అదుపుతప్పి మాట్లాడడం సరికాదని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం రోజున ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ శ్రీపాద రావు మాజీ ఎమ్మెల్యే పుట్టమధుకు రాజకీయ బిక్ష పెట్టిన విషయాన్ని మరిచిపోయి మాట్లాడుతున్నారని అన్నారు.శ్రీపాద రావు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతినిధిగా ఆ పదవికి వన్నె తెచ్చి దేశంలోనే ఒక గొప్ప స్పీకర్ గా పెరుగంచిన వ్యక్తి అని అన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు శ్రీపాద రావు మూడుసార్లు శ్రీధర్ బాబును ఐదు సార్లు ప్రజలు గెలిపించడం జరిగిందని గుర్తు చేశారు.దుద్దిల్ల శ్రీధర్ బాబు నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గం లోని ఉన్నటువంటి ప్రజానీక సమస్యలు పరిష్కరిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గఅందించినటువంటి రాజ్యాంగం ద్వారా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వారందరినీ సమానంగా చూస్తూ ప్రజల అభివృద్ధి కోసం దళిత బహుజనుల అభివృద్ధి కోసం శ్రీధర్ బాబు కృషి చేస్తా ఉన్నారని వారు తెలిపారు.పుట్ట మధు ఏదైతే రాబోయే రోజులలో ఈ ప్రాంతంలో ఉన్నటువంటి శ్రీపాద రావు విగ్రహాలు కులుచుతామని మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.నీకు దమ్ముంటే ఒకసారి శ్రీపాద రావు విగ్రహాన్ని ముట్టుకొని చూడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకులు సత్తా ఏందో నీకు చూపిస్తాం హెచ్చరించారు. మంగళవారం రోజున ని ఇంటి ముందు ధర్నాకు దిగడమే కాదు రాబోయే రోజులలో నిన్ను రోడ్డుమీద తిరగకుండా తరిమికొడదామని హెచ్చరించారు.శ్రీపాద రావు, శ్రీధర్ బాబు మోచేతి నీళ్లు తాగి ఇవాళ దుద్దిళ్ల కుటుంబం పైనే ఆరోపణలు చేస్తావున్నావు..గతంలో నువ్వు జెడ్పిటిసిగా గెలిచినప్పుడు నా దైవ సమానులు అయినటువంటి శ్రీపాద రావు మీద ప్రమాణం చేసి నువ్వు ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఓడ దాటేటప్పుడు ఓడ మల్లన్న ఓడ దాటంగానే బోడ మల్లన్న అన్నట్టుగా మాజీఎమ్మెల్యే మధు వ్యవహారం ఉందని అన్నారు.లాయర్ వామనరావు దంపతుల హత్య కేసులో సిబి సిబిఐ కి విచారణ జరుగుతున్నటువంటి భాగోతం బయటపడుతుందని భయంతో నోటికి వచ్చినట్టు మాట్లాడతా ఉన్నావని సిబిఐ త్వరలోనే విచారణ జరిపి నిన్ను కటకటాలకు పంపించడమే కాకుండా ఇంకోసారి శ్రీపాద రావు పైన, శ్రీధర్ బాబు పైన, శ్రీనుబాబు పైన అనుచిత వాక్యాలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు.జనాలు నిన్ను మర్చిపోవడంతో మతిభ్రమించిన వ్యక్తి వలె వ్యవహరిస్తున్నారాని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, పి ఏ సి ఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, ముత్తారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవేన సంపత్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాష,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షుడు వినీత్, ఏ ఏం సి డైరెక్టర్ బుచ్చం రావు, మాజీ సర్పంచులు తూటి రజితు రఫీ,తాటిపాముల వకులరాణి-శంకర్,ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కోల విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల చందు,అమ్ము వెంకటస్వామి,గుడి కొండల్ రాజకుమార్,చొప్పరి సదయ్య,భోగం అశోక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో గుమ్మడి వీరయ్య ఇటీవల మరణించగా బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించు వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుంట యశోద ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పేరపెల్లి గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు భోగే తిరుపతి తల్లి పోశమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, గుర్రం లక్ష్మీమల్లు, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, చిందం తిరుపతి తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# పెరియార్ సిద్ధాంతాలను కొనసాగించాలి

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సింగడి పాండు

**బోధన్, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో భారత స్వతంత్ర సమరయోధుడు, ఆత్మగౌరవ ఉద్యమ నిర్మాత పెరియర్ రామస్వామి 146వ జయంతి సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సింగడే పాండు ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బహుజన సమాజం అసమానతల నుండి బయట పడటానికి అయన అనేక ఉద్యమాలు చేశారాని, నేటి తరం అయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్, బోధన్ నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, అసెంబ్లీ ప్రెసిడెంట్ బాగారే గంగాధర్, సీనియర్ నాయకులు బర్ల రాములు, పట్టణ అధ్యక్షులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పాట ఆవిష్కరణ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :**రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘా లకు ఇస్తున్న ప్రాధాన్యత మరియు మహిళా శక్తి పథకంపై డి ఆర్ డి ఎ కల్చరల్ కో ఆర్డినేటర్ ఆష్ట గంగాధర్ రచించిన పాటను బుధవారం ప్రజా పాలన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన్, నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి సీపీ సాయి చైతన్య, డి ఆర్ డి ఎ పీ డీ సాయి గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గడుగు గంగాధర్, నూడా చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, కవితారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



మంథని, (జనంసాక్షి) : భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మంథని నియోజక వర్గం పరిధిలోని కమాన్ పూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బిజెపి రాష్ట్ర నాయకులు దండే లక్ష్మీనారాయణ, మట్ట శంకర్ జంగపెల్లి అజయ్, మల్లారపు అరుణ్, బొంపెల్లి మొండయ్య, బర్ల సదానందం, గుండా నాగయ్య, పంతగాని విశ్వతేజ, పెద్దపెల్లి శ్యాంసుందర్, వడ్లకొండ తిరుపతి, మట్ట మల్లేష్, కొమ్ము శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, మోర ప్రశాంత్, భానుచందర్, ఆసం శ్రీనివాస్, మండల సంతోష్, గొట్టే సంపత్, జంగపెల్లి శ్రీనివాస్, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకున్న బిజెపి నాయకులు



**సైదాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** సైదాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలోఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వీరమల్ల రవీందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జంపాల సంతోష్ , అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ఈ తెలంగాణ ప్రాంతానికి నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగి తెలంగాణ విమోచనం ఏర్పడడం జరిగిందని దానికి భారతీయ జనతా పార్టీ కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తున్నారని ఈ దేశానికి ఆగస్టు 15 1947న స్వతంత్రం వచ్చిన తెలంగాణ ప్రాంతానికి సెప్టెంబర్ 17 1948లో స్వతంత్రం వచ్చిందని ఆనాటి భారత ఉప ప్రధాని కేంద్ర హోం శాఖ మంత్రులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరువతో ఈ ప్రాంతం నిజాం నిరంకుశ పాలనకు నుంచి విముక్తి పొంది స్వతంత్ర భారతంలో కలవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్ నెల్లి శ్రీనివాస్ మునిపల అశోక్ ప్రసాద్ రెడ్డి కంది మల్లారెడ్డి సత్యం యువ మోర్చా నాయకులు భరద్వాజ రఘు కార్తీక్ నాయకులు గణేష్ యాదగిరి గణేష్ రెడ్డి సతీష్ కుమార్ ఆనంద్ రాజేశ్వరరావు తిరుపతి రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## రామగిరిలో అంబేద్కర్, పూలే విగ్రహాలకు పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరీ కాలనీ మార్కెట్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ పూలే విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలదండలు వేశారు. కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామంలో బారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేసిన తప్పా అని శంకేసి రవీందర్ ప్రశ్నించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మ్యాదరవేన కుమార్ తీవ్రంగా ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో మంథని ఎమ్మెల్యే కేవలం తనతండ్రి శ్రీపాదరావు విగ్రహాలు మాత్రమే పెట్టుకుంటామని, ఇంటింటికి తన తండ్రి విగ్రహాలు ఇస్తామంటామని ఇంకా ఎవరి విగ్రహాలు ఉండవద్దనే ఆలోచనతో మందిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిపై కార్యకర్తలను పురమాయించి దాడి చేయించాడని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడవక ముందే ఇంతలా దాడికి పాల్పడితే మరో రెండేళ్లు ఎలా గట్టెక్కుతుందని మనం చూడాల్సిన పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయని అన్నారు. అంబేద్కర్ విగ్రహం అవిష్కరించి 24గంటలు గడువకముందే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై దాడికి దిగడం ఎంత అరాచకమో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో అనేక విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆవిష్కరించారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే వచ్చే ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని తరిమికొడుతారని ఈసందర్బంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్ ,నాయకులు రొడ్డ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గారి ఆదేశానుసార ంకామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ మరియు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ఆదేశానుసారం బుధవారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి జాతీయ జెండా ఆవిష్కరణ ను బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని జాతీయ జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈ నెల 20న పెన్షన్ల మంజూరు కోసం గ్రామ పంచాయతీల ముందు నిరసన చేస్తాం



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 17, (జనంసాక్షి)** : ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామపంచాయితీ కార్యాలయాల ముందు ఈ నెల 20న వికలాంగులు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, బీడి కార్మికులు, గీతా కార్మికులు, చేనేత కార్మికులు, పెన్షన్దారులందరూ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఈ నెల 20న ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం చేద్దామని గొల్లపల్లి గ్రామంలో పెన్షన్‌దారులకు కలిసి ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ అన్నారు. అన్ని గ్రామాలలో ఉన్న పెన్షన్ దారులు, కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరు కాని వారందరూ కూడా ఈ నిరసన కార్యక్రమంలో రావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 4 వేలు ఉన్నవారికి 6వేలు వికలాంగులకు ఇస్తామని, చేయూత పెన్షన్‌దారులందరికి 2 వేలు ఉన్నవారికి 4 వేలు ఇస్తామని, రక్తహీనత ఉన్నవారికి 15 వేల పెన్షన్ ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. మాట ఇచ్చి ఇప్పటికీ ఇరవై ఒక్క నెల అయిపోయిందని, కొత్త వారికి ఇవ్వడం లేదు పాత వారికి పెంచడం లేదన్నారు. మంద కృష్ణ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేద్దామని లక్ష్మణ్ కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అందే సామ్యూల్, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 17, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల కార్యలయాల ఆవరణలో, గ్రామ పంచాయతీల ముందు అధికారులు, నాయకులు బుధవారం ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ సుజాత, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో సత్తయ్య, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాహుల్‌రెడ్డి, సిఐ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేందర్, దండు శ్రీనివాస్‌లు, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రఘు, ఐకెపి సెంటర్‌లో గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలు చిన్నమేని మౌనిక, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ కృష్ణహరి, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ మహ్మద్ లతీఫ్ జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సైలు రాహుల్ రెడ్డి, మోతిలాల్, ఎఎస్ఐ పాషా, కాంగ్రెస్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్ రెడ్డి, ఎడ్ల రాజకుమార్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

### వ్యవసాయ శాస్త్రవేత్త మదన్ మోహన్ రెడ్డి



ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 17, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామములో బుధవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (జిల్లా ఏరువాక కేంద్రం) కరీంనగర్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన కిసాన్ సారథి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మంచి దిగుబడులు పొందాలని సూచించారు. రైతులు కిసాన్ సారథి టోల్ ఫ్రీ నెంబర్ 14426, 1800123 2175కి కాల్ చేసి పంటలలో తమకున్న సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడి నివృత్తి చేసుకోవచ్చన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పిజెటిఎయూ యూట్యాబ్ ఛానల్ మీద రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా అందరూ యూట్యూబ్ ఛానల్‌ని సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని కోరారు. కరీంనగర్ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర అధికారి డాక్టర్ హరికృష్ణ, వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ ఇ. రజనీకాంత్ రైతులు సాగు చేస్తున్న పంటలలో ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి వైష్ణవి, రావేప్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పలన దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఎంపీడీవో యాదగిరి

**సైదాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)0 3**సైదాపూర్ సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సైదాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి యాదగిరి బుధవారం రోజున ఉదయం 8.45 కి జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ కాంగ్రెస్ నాయకులు గుండారపు శ్రీనివాస్ మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ఐకెపి ఎపిఎం సీసీ లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గుండాల్లా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



**ముత్తారం సెప్టెంబర్ 17(జనంసాక్షి)** మంథనిలో కాంగ్రెస్ నాయకులు గుండాల్లా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తాలో బుధవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ మంథని నియోజకవర్గంలో గత 45 సంవత్సరాల నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, బడుగు బలహీనమైన సబ్బండ జాతుల ఓట్లు వేయించుకొని ఏనాడు వారిని దుద్దిళ్ల కుటుంబం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇక్కడి బడుగు, బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన శ్రీధర్‌బాబు వారికి అభ్యున్నతికి ఏనాడూ కృషి చేయలేదని అన్నారు. ఎన్నో ఏళ్లుగా మంథనిని పాలిస్తున్న దుద్దిళ్ల కుటుంబం నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి ఆవగింజత కూడా లేదని అన్నారు.నిత్యం ప్రజల కోసమే పని చేస్తూ, ప్రజా క్షేత్రం ఉంటున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటి ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా పేరుతో దాడికి దిగారని, ఇది సరైంది కాదని, మరోసారి ఇలాంటివి జరిగితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు అత్తే చంద్రమౌళి,జక్కుల ముత్తయ్య, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, దళిత నాయకుడు ఉట్ల శ్రీనివాస్,మాజీ సర్పంచులు ఇల్లందుల అశోక్,ఒడ్నాల రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి,అలువోజు రవీందర్,మద్దెల దివాకర్,గిరి వీరేందర్,రామగాళ్ల మధుకర్, శేరు స్వామి,ఎర్రం సదానందం,సల్ల సమ్మయ్య, దేవునూరి సతీష్,గట్టు రమేష్,కూరాకుల ఓదెలు, కన్నూరి ఓదెలు తదితరులున్నారు.

## పరిశుభ్రత లేని పల్లె ప్రకృతి వనం

### నిర్లక్ష్య ధోరణిలో పాలన అధికారి

**కోనరావుపేట(జనంసాక్షి):**కొనరావుపేట మండల కేంద్రంలో గత బీఆర్ ఎస్ ప్రభుత్వం రూ.10 లక్షల వ్యయంతో పల్లె ప్రకృతి వనం, పిల్లలకు ఆటవిడుపుగా పిల్లలకు పార్కు నిర్మించగా అది నేడు ముళ్లచెట్లకు నిలయంగా మారింది. ఈ విషయమై గ్రామపంచాయతీ పాలన అధికారి దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించకోకపోవడంతో ఎంతో ఖర్చు చేసి నిర్మించిన పార్కు నిరుపయోగంగా మారడంతో గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలన అధికారి శ్రద్ధ చూపి ముండ్ల చెట్లను తొలగించాలని కోరుతున్నారు

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



కోనరావుపేట(జనంసాక్షి):కోనరావుపేట మండల మార్కెట్ కమిటీ నిజామాబాద్ లో బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ పథాకవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మేకల ప్రభాకర్ రెడ్డి మందాల లింబయ్యముత్యాల శ్రీనివాసరెడ్డి,సాసల మల్లేశం, గొట్టిపర్తి లత రామచంద్రం,ఇస్లావత్ వాల్యానాయక్,అజీమ్ పాషా,ఉప్పల ఆఫీస్ సిబ్బంది షెఫీ,రమేష్ రజిత పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యం పూర్తి చేయాలి

**నాగిరెడ్డిపేట్ సెప్టెంబర్ 17 జనం సాక్షి**...మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామ సంఘల వివోఏలతో మండల ఇన్చార్జి ఎపిఎం రామ్ నారాయణ గౌడ్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .సెప్టెంబర్ నెల నాటికీ ఈ సంవత్సర టార్గెట్లో 50%శాతం ఋణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని,అలా పూర్తి చేయనివారు ఈనెల చివరి వరకు ఆలక్ష్యాన్ని సాదించాలని సిబ్బందికి సూచించారు.వివో పుస్తక నిర్వహణపై సిబిఓ ఆడిటర్ వివోఏలకు అవగాహన కలిపించారు. ఎస్.హెచ్.జి అకౌంటింగ్ ప్రతి నెల ఎప్పటికి అప్పుడు పూర్తి చేయాలని,ఆన్లైన్ పనులు ప్రతి నెల ఎంటర్ చేయాలని ఏపీఎం రామ్ నారాయణ గౌడ్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత,కార్యదర్శి మంజుల, కోశాధికారి మమత,సిసిలు నారాయణ,దత్తు,రమేష్, రషీద్,రవి ,నజీం,సావిత్రి అకౌంటెంట్ రాజు ఆపరేటర్ రవి,విఓఏలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**ముస్తాబాద్ సెప్టెంబర్ 17( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో సెప్టెంబర్ 17 విమోచ దినాన్ని వేడుకలో 22 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో భాగంగా జెండా ఎగరవేసి నా ప్రభుత్వ అధికారులు తాసిల్దార్ రామచందర్ , నీటిపారుదల శాఖ అధికారి రవీందర్ కుమార్, ఎంపీడీవో లచ్చులు , ఎస్సై గణేష్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, వివిధ పార్టీ నాయకులు, గజ్జల రాజు, సౌలకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

### జాతీయ జెండా ఆవిష్కరించిన తాసిల్దార్ రామచందర్



**ముస్తాబాద్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని తాసిల్దార్ రామచందర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి . ఈ సందర్భంగా తాసిల్దార్ రామచందర్ మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో విశిష్ట స్థానం కలిగిఉందని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా 1948 వరకు నిజాం పాలన కొనసాగిందని, సాయుధ పోరాటం ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ స్వతంత్ర భారతదేశంలో విలీనం అయిందని ఆయన వివరించారు. ఆ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఎస్పి పోలీసు విభాగం ప్రజాసేవలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజల భద్రతే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు , ఆర్ఐ రఘు, విలేజి జి పి ఓ లు, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య పోలీస్ సిబ్బంది వందన సమర్పణ చేశారు, సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో ధర్మం కోసం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు గంభీరావుపేట కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి సీనియర్ మండల ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి కారణజన్ముడు





**సైదాపూర్ సెప్టెంబర్ 17( జనం సాక్షి)** భారతదేశాని ప్రపంచంలో విశ్వ గురువుగా నిలబెడుతున్న కారణజన్ముడు నరేంద్ర మోడీ అని బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు సెప్టెంబర్ 17 నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సైదాపూర్ మండల కేంద్రంలో బిజెపి సైదాపూర్ మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సైదాపూర్ మండల బిజెపి ఆఫీసులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది రక్తదాన శిబిరంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలు ప్రపంచం మొత్తం కూడా నరేంద్ర మోడీ పాలన పై అందరూ హర్షం వ్యక్తం చేస్తూ వరుసగా మూడు పర్యాయాలు ప్రధానిగా కొనసాగుతూ ఈ దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవడానికి అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తూ ప్రపంచ దేశాలు భారతదేశం ముందు మోకరిల్లుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విమల రవీందర్ రెడ్డి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జంపాల సంతోష్ యువమోర్చా నాయకులు చిక్కుల భారత జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెలిచాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమం



**రామడుగు(జనంసాక్షి):** వెలిచాల గ్రామములో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంపు బుధ వారం ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.మనోహర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ శిబిరాలతో విద్యార్థులలో సామాజిక సేవ చెయ్యాలనే దృక్పథం ఏర్పడి దేశ అభివృద్ధికి ఉపయోగ పడుతుంది అన్నారు.అలాగే ఏడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల క్రమశిక్షణతో పాట సామాజిక అవగాహన ఏర్పడుతుందన్నారు. మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు మాట్లాడుతూ విద్యార్థులంతా సమాజం పట్ల ప్రేమ,దయతో ఉండాలని,దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించి మీకు,మీ కుటుంబానికి మంచి పేరు తేవాలని కోరుకుంటున్నాను అలాగే ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమములో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో సంఘ సంస్కర్త కళ్లేపెల్లి పరశురాములు,బండపెల్లి శ్రీకృష్ణ,వెంకట రమణ,నర్సయ్య ,వంగ ప్రభాకర్ పాల్గొన్నారు

## ఘనంగా ప్రజా పాలనదినోత్సవం

### జాతీయ జెండాల ఆవిష్కరణ



సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) : ప్రజా పాలన దినోత్సవాన్ని సుల్తానాబాద్ మున్సిపల్ లోని పలుకార్యాలయాలలో ఘనంగా నిర్వహించి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక (మినీ కలెక్టరేట్) తహసిల్దార్ కార్యాలయం ముందు అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ కార్యాలయంలో సిఐ సుబ్బారెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శనం రావ్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు కార్యక్రమాలలో ఎస్సైలు, శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, వేణుగోపాల్, ఏఎస్ఐ హనుమంతరావు, కొమురయ్య, మార్కెట్ కార్యదర్శి నారా మనోహర్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, మార్కెట్ డైరెక్టర్లు కందునూరి పోచన్న, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మల్లయ్య, నన్ను, జూపాక కుమారస్వామి, సలీం, తహసిల్ సిబ్బంది సురేందర్, వినయ్, ఆ ర్ ఐలు వినోద్, సమ్మయ్య, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాజీపేట పి హెచ్ సిలో కంటి వైద్య పరీక్షలు



**వేములవాడ గ్రామీణం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ రత్నమాల ఆధ్వర్యంలో బుధవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా వేములవాడ అర్బన్, రూరల్ అన్ని సబ్ సెంటర్లలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ, వైద్య సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# 60 సంవత్సరాల నుండి పెద్దపల్లి ప్రాంత ప్రజలకు వైద్య ' సేవ'లు అందిస్తున్న డాక్టర్ టి వెంకటేశ్వర్లు

### మహిళల కోసం విహెచ్ పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రం కు కుట్టు మిషన్ లు పంపిణీ

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
పెద్దపల్లి పరిసర ప్రాంత ప్రజలకు 60 సంవత్సరాలుగా పెద్దపల్లి పట్టణంలో సుభాష్ నర్సింగ్ హోమ్ లో డా . తంగేడ వెంకటేశ్వర రావు వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కేంద్రంలో ఉచితంగా మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నారు . ఈ సందర్భంగా డా. టి వెంకటేశ్వర రావు తమ వంతు సహాయంగా రెండు కుట్టు మిషన్ లు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం లో మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అంకిత భావంతో పనిచేసే స్వయంకృషితో రాణించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మం సనాతన ధర్మం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్ గౌడ్, కార్యదర్శి నాగులమల్యాల సత్యం, కొండపాక శ్రీనివాసాచార్యులు, మురళి మోహన్, బొమ్మకంటి రవి, గాజర్ల సతీష్ చంద్ర, మాజీ బి జె వై ఎం రాష్ట్రనాయకులు ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కారుకురి సుధాకర్ పటేల్, తారభాయి, మూల కవిత, శ్రీవాణి రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ భవన్ లో ఘనంగా జాతీయ సమైక్య దినం

- కుల మతాలకతీతంగా కెసిఆర్ సమైక్య పాలన
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్
- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
తెలంగాణ ఉద్యమ రథసారథి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ సమైక్య దినంగా ప్రకటించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా బి ఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ఒకే జాతి, ఒకే దేశం నినాదంతో కెసిఆర్ సెప్టెంబర్ 17ను సమైక్య దినంగా ప్రకటించారని, కులాల పేరిట, మతాల పేరిట వేరైతే దేశం లో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, అందరు కలిసి ఉన్నప్పుడే దేశం బాగుపడుతుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే ఈరోజు ఘనంగా జాతీయ సమైక్య దినం జరుపుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,మాజీ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్ పూదర్ చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, జావేద్, వెన్నం రవీందర్, మధు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని మహిళల ఆరోగ్యంపై కుటుంబ సద్రుడత స్వశక్తి కరణ పై, మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఆత్మ విశ్వాసంతో ఉండాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం మండలంలోని ఐత్రాజ్పల్లి గ్రామంలో డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో మహిళలకు ఇట్టి పథకంపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్ రోజా, పి హెచ్ ఎన్ సౌందర్య తదితరులు హాజరై పలువురి మహిళలకు స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఇట్టి పథకాన్ని దేశవ్యాప్తంగా బుధవారం అధికారికంగా ప్రారంభించారని, మహిళలందరూ ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలి

### నూతన భవనంలోకి విద్యార్థులను వెంటనే మార్చాలి

### విద్యార్థులకు విషజర్వాలు రాకుండా గురువులు వైద్యులను సంప్రదించాలి

### జిల్లా విద్యాధికారి ఎస్. వినోద్

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 17, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి ఎస్. వినోద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా నూతన, పురాతన పాఠశాలను పరిశీలించి కొత్త భవనంలోకి మార్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో డిఇఓ మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది అంటూ అడిగి తెలుసుకున్నారు. భోజనంలో కోడిగుడ్డు పెడుతున్నారా అని ప్రశ్నించగా విద్యార్థులు సమాధానం ఇస్తూ భోజనం సరిగా ఉందని కోడిగుడ్డు కూడా పెడుతున్నారని తెలిపారు. విష జర్వాల వల్ల విద్యార్థులు బడికి హాజరు కాకపోవడంతో ఏఎన్ఎం పద్మకు ఫోన్ చేసి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వ్యాధులు రాకుండా నివారించాలని డిఇఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణహరి, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సాదియా, ఉపాధ్యాయులు తాళ్ల తిరుపతిలు పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం సందర్శించిన జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి





**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
బుధవారం మండల కేంద్రలోని వైశ్యా భవన్ లో భారత ప్రధాని నరేంద్రమోదీ,75వ జన్మదినాన్ని పురస్కరించు కుని సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వడా జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్లు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కాసగోని నిర్మల, మండల కన్వీనర్లు ఉషన అన్వేష్ యాదవ్, ఎల్లెంకి రాజుల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్, సౌజన్యంతో మెగా రక్త దాన శిబిరం నిర్వహిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి హాజరై రక్త దాన శిబిరాన్ని ప్రారంభించడం ప్రారంభించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న భారత దేశాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన నాయకులు నరేంద్రమోదీ అని, వారి 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 75యూనిట్ల రక్తం ఇవ్వడం సంతోషంగా ఉందని, గత 12 సంవత్సరాలుగా దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకి తీసుకుపోతున్నాడని, తనకంటూ ఒక కుటుంబం లేకుండా దేశప్రజలే తన కుటుంబసభ్యులుగా నరేంద్ర మోదీ, బావిస్తారని, ఆర్టికల్ 370 రద్దు కానీ, రామ మందిర నిర్మాణం, పుల్వామా ఉగ్రవాదులను మట్టుపెట్టడం కానీ, గ్రామాల్లో 90 శాతం రహదారులు పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నరేంద్ర మోడీ, మరెన్నో జన్మదినాలు జరుపుకుని దేశాన్ని మరెంతో ముందుకు తీసుకు వెల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్, కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, నాయకులు చింతల లింగా రెడ్డి,రఘుపతి రావు, చాతరాజు రమేష్,గుంటి కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కందునూరి కుమార్,గుడ్ల వెంకటేష్, సతీష్, పింగళి సమ్మిరెడ్డి,ఎర్రం సంతోష్ రెడ్డి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, చిట్టవేని సదయ్య,ఎగుర్ల రాజయ్య, నల్లవెల్లి శంకర్, పసిడ్ల రాజు, వడ్లకొండ మహేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీనివాస్,ఆకుల లక్ష్మణ్,పొలం వేణు, మారం రమేష్, వలస సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జిసి ,తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్‌గా జి అంజన్ కుమార్ నియామకం

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ పర్యావరణం అడవులు రాష్ట్ర సాంకేతిక శాఖ డైరెక్టర్ ఆదివారం ఎన్జీసీ తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గా గూళ్ళ అంజన్ కుమార్ ను నియామకం చేశారు. ఇదివరకు గూళ్ళ అంజన్ కుమార్ జిల్లా ఎన్జీసి కోఆర్డినేటర్ గా పనిచేశారు. పెద్దపెల్లి జిల్లా లోని జడ్పిహెచ్ఎస్ ఎన్టిపిసి జ్యోతి నగర్ స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం) గా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ స్థిరత్వం మరియు విద్య పట్ల నిబద్ధతను గుర్తిస్తుందని, బ్రాండ్ అంబాసిడర్ గా అవగాహనను వ్యాప్తి చేయడానికి, యువతను ప్రేరేపించడానికి, పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తానని తెలిపారు.





## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**పిట్లం సెప్టెంబర్ 17(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని తెలంగాణలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్, మండల తహసిల్దార్ కార్యాలయం మరియు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఎమ్మార్వో రాజా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విలువలను గుర్తుచేస్తూ తెలంగాణ బానిస సంకెళ్లను తెంచిన చారిత్రక ఘట్టం17 సెప్టెంబర్ 1948 న ఆవిష్కృతమైంది ప్రజా పోరాటం నాడు రాచరిక పాలన కు చెమర గీతం పాడింది భారతదేశంలో అంతర్భాగమై తెలంగాణ స్వేచ్ఛ స్వాతంత్రం పొందింది గుర్తు చేసుకున్నారు.



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం. జాతీయ జెండాల ఆవిష్కరణ

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక (మినీ కలెక్టరేట్) తహసిల్దార్ కార్యాలయం ముందు అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ కార్యాలయంలో సిఐ సుబ్బారెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శనం రావ్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు కార్యక్రమాలలో ఎస్సైలు, శ్రావణ్ కుమార్, అశోక్ రెడ్డి, వేణుగోపాల్, ఏఎస్ఐ హనుమంతరావు, కొమురయ్య, మార్కెట్ కార్యదర్శి నారా మనోహర్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, మార్కెట్ డైరెక్టర్లు కందునూరి పోచన్న, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మల్లయ్య, నన్ను, జూపాక కుమారస్వామి, సలీం, తహసిల్ సిబ్బంది సురేందర్, వినయ్, ఆ ర్ ఐలు వినోద్, సమ్మయ్య, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవములు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
స్థానిక వేణుగోపాలస్వామి ఆవరణలో, బుధవారం సుల్తానాబాద్ పట్టణ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ, జయంతి వేడుకలు అత్యంత మహా వైభవముగా నిర్వహించారు. పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం మాజీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చిలుమోజు, వీరనారాయణ చార్యులు విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘ నాయకులు చిలుమోజు వీరాచార్యులు విశ్వకర్మ పతాకావిష్కరణ చేసిన చిలుమోజు వీరాచారి మాట్లాడుతూ భూమి, జలము,అగ్ని,వాయువు,ఆకాశము, బ్రహ్మ ,విష్ణు ,మహేశ్వర, ఇంద్ర,సూర్య, నక్షత్రంబులు లేని వేళ విశ్వకర్మ స్వయంభు రూపుడైయున్నాడన్నారు. ఈ కార్యక్రమములో విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు నాయకులు వీరాచార్యులు, పూసాల ఆంజనేయులు, దానోహం,వెంకటేశ్వర్లు, దానోహం ఆంజనేయులు,జూపాక కుమారస్వామి, శ్రీమంతుల సదానందం,శ్రీమంతుల సంపత్, వెల్ది గోపాల్, లక్ష్మీనారాయణ, కృష్ణమాచారి,చంద్ర సేన చారి, సత్యనారాయణ, వెంకటాచారి, రమేష్, సంతోష్, గోపి, వెంకట చారి,అనిల్, అబ్బోజి రాజనందం, రాములు, సుదర్శనం, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణరావు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పెద్దపెల్లి మాజీ ఎంపీపీ సందనవేణి సునీతు రాజేందర్ యాదవ్, మరియు మాజీ కౌన్సిలర్లు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ బిజెపి నేతలకు జిల్లా కమిటీలో చోటు..!

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా కడారి అశోక్ రావు,జిల్లా ఉపాధ్యక్షునిగా సాదరి మహేందర్ యాదవ్,కోశాధికారిగా కామణి రాజేంద్రప్రసాద్ నియామకం**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
ఎట్టకేలకు జిల్లా బిజెపి కార్యవర్గంలో సీనియర్ నేతలకు చోటు దక్కింది. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి క్రియాశీలక నేతలు కడారి అశోక్ రావుకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సౌదరి మహేందర్ యాదవ్ కు జిల్లా ఉపాధ్యక్షునిగా, కామణి రాజేంద్రప్రసాద్ కు జిల్లా కోశాధికారిగా నియామకం చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నేతలు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కామణి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్, సర్పంచ్, ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డికి, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం ఖాయమని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కామని రాజేంద్రప్రసాదులకు జిల్లా కార్యవర్గంలో చోటు లభించడం పట్ల పలువురు బిజెపి పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారు.







## జిల్లా వైద్య - ఆరోగ్య శాఖ సిబ్బందికి హైపటైటిస్ బి వ్యాది నిరోధక టీకాలు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సిబ్బందికి బుధవారం హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమమును జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వాణిశ్రీ మరియు టి .వి.వి పి. ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హెపటైటిస్ బి వ్యాధి ముఖ్యంగా రక్తం, శరీర ద్రవాల వ్యాప్తి చెందుతుంది, కావున హెపటైటిస్ బి సోకిన వ్యాధికి సేవలు అందించే క్రమంలో ఈ వ్యాధి వైద్య సిబ్బందికి సోకే అవకాశం ఉంది అని అన్నారు. అందుకు వైద్య సిబ్బంది రక్షణ కొరకు ఈ వ్యాధి నిరోదక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జీరో డోస్ తీసుకున్నాక నెలకు ఒక డోస్, 6 నెలల తర్వాత రెండవ డోస్ తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. కిరణ్, ఆర్. ఎం.ఓ. డాక్టర్ విజయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున మరియు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన షాహిద్ మసూద్..(ఆర్.డి ఎం.ఏ)

**పెద్దపల్లి,సెప్టెంబర్ 17(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని రాఘవపూర్ గుట్ట వద్ద మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద జరుగుతున్న బయో మైనింగ్ లెగస్సి వేస్ట్ వర్క్స్ పరిశీలించిన(ఆర్డిఎంఏ) రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మసూద్ మరియు ఇంజనీరింగ్ విభాగం (ఎస్ ఇ) సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు వారు ఈసందర్భంగా ఏజెన్సీ వారికి తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు తగు సూచనలు తెలిపారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లు మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించారు .ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వారిని శాలువలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఎస్పీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐపీఎస్ ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి.శ్రీధర్, ఇన్స్పెక్టర్ లు రామన్, జార్జ్, శ్రీనివాస్,ఆర్.ఐ లు సంతోష్ కుమార్, నవీన్, క్రిష్ణ, ఎస్.ఐ, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ఆర్మూర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి): ఆర్మూర్ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఏఎంసి చైర్మన్ సాయిబాబా గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ ఇట్టం జీవన్, డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం చైర్మన్ సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన విజయవంతంగా అమలవుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు.గత పదేళ్లలో తెలంగాణ వెనుకబడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో కుర్చీల పంపిణీ

బోధన్, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బోధన్ నియోజకవర్గ బిజెపి నాయకులు మారోజు సుధాకర్ చారి ఆధ్వర్యంలో బుధవారం బోధన్ పట్టణంలో గల 35 వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో కుర్చీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 60వ భూత్ అధ్యక్షులు నారోజు వెంకట రమణాచారి 61వ భూత్ అధ్యక్షులు స్వామి, నిఖిల్ అప్ప, లోకం రాజశేఖర్, వద్నాల శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ స్వరూప రాణి, ఆయా భాగ్య తదితరులు పాల్గొన్నారు.






## ఎస్టీయూ బోధన్ మండల అధ్యక్షునిగా నెమలి సంజీవ్ కుమార్

బోధన్, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) : స్టేట్ టీచర్స్ యూనియన్ ఎన్నికల్లో భాగంగా బుధవారం బోధన్ మండల శాఖను ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు బోధన్ అర్బన్, మండల అధ్యక్షునిగా నెమలి సంజీవ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నెమలి సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ సలీం లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు జిల్లా అధ్యక్షులు ఎస్ దర్మెందర్, ప్రధాన కార్యదర్శి సి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు..!

### బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మంథని, (జనంసాక్షి) : భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళు _న్నదని బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మంథని పట్టణంలో ఘనంగా విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్రమోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం మంథని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సేవ పక్వాడ్ 2025 లో భాగంగా మంథని నియోజకవర్గ కేంద్రమైన మంథని పట్టణ పరిధిలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బిజెపి పార్టీ పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల ఎలక్షన్ కన్వీనర్, పెద్దపల్లి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంథని



పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించి సాధారణ ప్రజానీకానికి స్వీట్లు పంచి పెడుతూ హాస్పటల్లో రోగులకు పాలు బ్రెడ్ సేవ దృక్పథంతో అందజేశారు. ఈ సేవా పక్వాడ్ కార్యక్రమం పట్టణ మండల కన్వీనర్లు నాంపల్లి రమేష్, మధుకర్ రెడ్డి పట్టణ, మండల కో కన్వీనర్లు బోయిని నారాయణ, ఎల్క సదానందం పర్యవేక్షణ చేయగా పట్టణ, మండల అధ్యక్షులు సబ్బని సంతోష్ వీరబోయిన రాజేందర్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, తోట మధుకర్, పట్టణ, మండల నాయకులు, వివిధ మోర్చా అధ్యక్షులు, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

రుద్రంగి సెప్టెంబర్ 17 (జనంసాక్షి) మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా పాలనలో భాగంగా జాతీయ జెండా ఎగరవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో పుష్పలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్, వ్యవసాయం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ చిలకల తిరుపతి, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, రుద్రంగి గ్రామపంచాయతీలో కార్యదర్శి రాందాస్, జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో హెడ్మాస్టర్ సమ్మయ్య జాతీయ జెండా ఎగరవేసి వందనం చేశారు. అలాగే తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి కార్యాలయంలో అధ్యక్షుడు జాతీయ జెండా ఎగరవేసి భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .అనంతరం మొక్కలు నాటారు. మానాల గ్రామపంచాయతీ కార్యాలో కార్యదర్శి జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, రుద్రంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్ జలపతి మాట్లాడుతూ... ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగిందని, రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టి సుమారు రెండున్నర సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇంటింటికి ప్రజాపాలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాపాలనకే పట్టం కడితే రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అందుతాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కొమ్ము రవీందర్ రెడ్డి, అల్లూరి సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్రం గంగ నరసయ్య, తర్రే లింగం, మాడిశెట్టి అభిలాష్, మానాల వీడిసి చైర్మన్ అంగారాకుల మహేష్, నాయకులు కేసిరెడ్డి నర్సిరెడ్డి, జక్కు మోహన్, జక్కు వంశీ, జక్కుల లక్ష్మీ నరసయ్య, ఎర్రం రాయలింగం, దెయ్యాల శ్రీనివాస్, పల్లి గంగాధర్,



అక్కినపల్లి శ్రీనివాస్, వడ్ల నారాయణ చేలకల గంగాధర్, వద్దూరి పరిసయ్య, చేలకల శ్రీనివాస్, అట్లపెల్లి మల్లేశం, మోతే నరసయ్య, దాసు, లక్ష్మీనరసయ్య, అధికారులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్17 జనంసాక్షి మండల ఎంపీడీవోగా ఇటీవల నూతన బాధితులు చేపట్టినటువంటి లలిత కుమారిని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ ప్రభాకర్ చారి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రాగూర్, కోఆప్షన్ సభ్యులు షాహిద్ పాష కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఇమామ్ ఉన్నారు.

# కాకా విగ్రహానికి నివాళులర్పించిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథనిలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కాకా వెంకటస్వామి విగ్రహానికి బుధవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళలో ప్రమాదానికి గురైన మంథని సివిఆర్ టివి రిపోర్టర్ మీరాల సాగర్ ని ఎంపీ వంశీకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా మీరాల సాగర్ కి ధైర్యంగా ఉండాలని, తన అండ ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ వంశీకృష్ణ హామీ ఇచ్చారు.







# ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన రోడ్ల పునరుద్ధరణ

## పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పిఆర్ రోడ్డు నుండి చుక్కాపూర్ మాచారెడ్డి పిడబ్ల్యుడి రోడ్డు వరకు గల బండ రామేశ్వరం పల్లి రోడ్డు మారమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన తేగిపోయిన రోడ్లు మరమ్మత్తు అనంతరం త్వరగా పూర్తి చేయించి ప్రజల రవాణా కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని అనిదులతో చేపట్టిన ఈ రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయించవలసిందిగా పంచా యతీరాజ్ అధికారులను ఆదేశించినారు. ఈ కార్యక్రమములో ఇఇ పంచాయతీరాజ్ దుర్గాప్రసాద్, పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ దోమకొండ స్వామి, ఏఈఈ లు సంజయ్, తేజస్విని పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా ప్రజాపాలన వేడుకలు



**ఎడపల్లి, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలంలో బుధవారం ప్రజాపాలన సందర్భంగా జండావిష్కరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దత్తాద్రి, ఎంపీడీవో శంకర్, సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, వివిధ కార్యాలయ అధికారులు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనుష, ఆర్ఐ ప్రకాష్, రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## బైక్ ను ఢీ కొట్టిన డీసీఎం - ఒకరి పరిస్థితి విషమం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :**



కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన చాకలి సాయిలు, కుమ్మరి విట్టల్ కలసి వ్యవసాయ పొలానికి ఎరువులు తీసుకొని రావడం కోసం బోధన్ కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గం మధ్యలో నస్రుల్లాబాద్ వద్ద గల నిజాంసాగర్ కాలువ వద్ద బోధన్ వైపు నుండి వస్తున్న డీసీఎం ఢీకోవడం జరిగిందని, అక్కడే ఉన్న వాహన దారులు 108 అంబులెన్సు కు వెంటనే సమాచారం అందించగా, అంబులెన్సు సిబ్బంది హుటాహుటిన క్షతగాత్రుల వద్దకు చేరుకున్నదని తెలిపారు. ఈ క్రమంలో కుమ్మరి విట్టల్ కు స్వల్ప గాయాలు కాగా మరొకరైన చాకలి సాయిలుకు కుడి చేయి పూర్తిగా చిట్లిపోయి ఉన్నదని గమనించి, చికిత్స అందించుకుంటూ అత్యవసర సేవల కొరకై, 108 సిబ్బంది ఈఎంటీ ముక్కగాల్ల ప్రసాద్, పైలట్ శ్రీకాంత్ నిజామాబాద్ జిల్లా కేంద్ర అస్పత్రికి తరలించారు.





# గృహ వినియోగానికి సోలార్ పవర్ అమర్చుకోండి

## గ్రామపంచాయతీ కార్యదర్శి గంగ జమున

**కమ్మర్పల్లి17సెప్టెంబర్(జనంసాక్షి)**
గృహవినియోగానికి ఉజ్వల్ సోలార్ పవర్ సిస్టంను అమర్చుకోవాలని కమ్మర్పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి గంగజమున పేర్కొన్నారు. బుధవారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ఉజ్వల్ సోలార్ పవర్ సిస్టంకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీ మరియు అతి తక్కువ వడ్డీకే బ్యాంకు లోన్ లభిస్తుంది. ఇంటిపై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్న తర్వాత మీకు కరెంట్ బిల్లు కేవలం ఫిక్స్ చార్జ్ 75 నుండి 150 రూపాయల లోపే బిల్లు వస్తుంది. ఈ పథకం ద్వారా సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునే వారికి ఐదు నుండి 10 సంవత్సరాల కాల పరిమితితో 90% బ్యాంకు లోను సదుపాయం ఉందని తెలిపారు. ఈ పథకానికి ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగులు అందరూ అర్హులే కావున ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరిన్ని వివరాలకై గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలో

# టార్గెట్ కమిటీ సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :**
సింగరేని సంస్థ ఆర్జీ-2 ఏరియాలో టార్గెట్ కమిటీ సభ్యులు జీఎం (సీపీఅండ్‌పీ) మనోహర్, జీఎం (ఓసీపీ) డీవీ సూర్యనారాయణరాజు, ఎజీఎం (ఐఈడీ) జి. వెంకయ్య, డీజీఎం దిలీఫ్‌లు ఉత్పత్తిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం జీఎం కార్యాలయంలో 2026-27 సంవత్సరానికి గాను ఆర్జీ-2 డివిజన్ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలతోపాటు లక్ష్యం సాధించడానికి కావలసిన పని స్థలాలు, మెటీరియల్ తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. ఓసీపీ-3 ప్రాజెక్టులో భారీ యంత్రాల విడి భాగాలను, యంత్రాల మరమ్మత్తుల విషయంలో ఏలాంటి అలసత్వం ప్రదర్శించరాదని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జీఎం రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఎస్ఈ (ఇఅండ్ఎం) చంద్రశేఖర్, డీవైఎస్ఈ నటరాజులు పాల్గొన్నారు.



# స్వస్థ "నారి" స్వస్తిక్ పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మండల వైద్యాధికారి అమరేందర్ రావు..



**ముత్తారం సెప్టెంబర్ 17(జనంసాక్షి)**
భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వస్థ నారి స్వస్తిక్ పరివార్ కార్యక్రమాన్ని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బుధవారం ముత్తారం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ప్రారంభించి మండల వైద్యాధికారి అమరేందర్ రావు మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం దేశంలోని ప్రతి కుటుంబంలో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు నేటి నుండి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించేందుకు స్వస్థనారి స్వశక్తి పరివార్ అభినయాన్ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిపి,షుగర్ జరిగిందన్నారు. అలాగే యుక్త వయస్సు ఉన్న వారికి రక్తహీనతకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేస్తూ,మహిళలకు ఆరోగ్య విద్యా బోధన వివరించడం జరిగిందన్నారు. పరీక్షలు నిర్వహించిన వారికి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లం దీప్తి,లావణ్య,లలిత రెడ్డి, గ్రేసీ మని,రమాదేవి, నర్సమ్మ,శ్రీనివాస్, జగదీశ్వర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరు జైలు శిక్ష...

## ఆరుగురు తహాశిల్దార్ ఎదుట బైండోవర్...

**ముత్తారం సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

నాటు సారా విక్రయిస్తున్నారనే కేసులో పాత నేరస్తులుగా ఉన్న ముత్తారం మండలంలోని మచ్చుపేట,పోతారం,ఖమ్మంపల్లి, మైదంబండ, అడవి శ్రీరాంపూర్, పారుపల్లి, గ్రామాలకు చెందిన వారిని శుక్రవారం రోజున మంథని ఎక్సైజ్ సి ఐ స్థానిక తహాశీల్దార్ మధుసూదన్ రెడ్డి ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాటు సారా గుడుంబా తయారీ నిషేధమని చట్ట విరుద్ధంగా ఎవరైనా నాటు సారా, గుడుంబా తయారు చేస్తే చట్టరీత్య బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో వారికి నగదు జరిమానా విధిస్తామని తెలిపారు. అంతే కాకుండా అంత కాకుండా బైండోవర్ నిబంధనల తోపాటు లక్షల రూపాయల జరిమానా ఉల్లంఘించి పలుమార్లు నాటు సారా అమ్ముతు పట్టుబడిన వ్యక్తిని తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి కరీంనగర్ జైల్లో హాజర్ పరిచినట్లుతెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీస్ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్,సిబ్బంది శ్రీనివాస్, మహేందర్, నిరంజన్, వసంత,రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

**చొప్పదండి ,సెప్టెంబర్ 17 (జనంసాక్షి ):**

చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .చిల్ల శ్రవణ్ మాట్లాడుతూ 50 కోట్ల నిధులతో అర్ణకొండ నుండి మల్యాల వరకు 35 కిలోమీటర్ల డబల్ రోడ్ వేయిస్తున్న శ్రీ నరేంద్ర మోదీ కి,కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, బిసి మోర్చా అధ్యక్షులు బొడిగె సురేష్, అనూష్,సులువ సంతోష్,ప్రశాంత్,అర్థవెల్లి శ్రీను, పూదరి మధు,బొడిగె ఆదిత్య,జాగిరి రాజేందర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషద్ కార్యాలయంలో జెండావందనం కార్యక్రమం!

**రాయికల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ మండల పరిషద్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సీఈఓ బి.గౌతమ్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, తాహసిల్దార్ నాగార్జున, ఏపీవో, ఏపీఎం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మితిమీరిన కోతుల ఆగడాలు.. నష్టపోతున్న రైతన్నలు..

**గంభీరావుపేట సెప్టెంబర్ 17 జనంసాక్షి**



కోతి చేష్టలు.. చూడడానికి వినోదంగా ఉంటాయి కానీ, ఇప్పుడు వాటి ఆగడాలు భరించలేని స్థాయిలో ఉన్నాయని గ్రామీణ పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, అంతే కాకుండా గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతుల కష్టాలు అంతా ఇంతా కాదు చేతికేందే సమయంలో వరి పంట కాస్త, కోతులు తినేస్తున్నాయని రైతులు వాపోతున్నారు, ప్రొద్దున నుండి రాత్రి సాయంత్రం దాకా కావాలి కాసిన వాటి ఆగడాలు ఎక్కువ కావడంతో వరి పంట చేసిన రైతులు లబోదిబోమంటున్నారు.వరి పొట్ట దశ వచ్చేసరికి సరైన టైంలో కోతులు తినడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని దీన్ని అరికట్టడం ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వివరాల్లోకెళ్తే మారలేని మహేష్ దాదాపు 5 ఎకరాల వరి పంట వేసినాడు ప్రొద్దున నుండి సాయంత్రం వరకు ఎంత కావాలి కాసిన వరి పంట నష్టం చేశాయని, ప్రభుత్వం ఆలోచన చేసి కోతుల నుండి పంట నష్టాన్ని అరికట్టాలని లేకపోతే నాలాంటి రైతులు ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు



## ప్రజలలో అవగాహన కల్పించడం కొరకు పోషణ్ మాహ్

**మెట్ పల్లి, సెప్టెంబర్ 17,(జనంసాక్షి)**

మెట్ పల్లి లోని ఎంపిడివో కార్యాలయంలో పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం 17-9-2025 నుండి 16-10-2025 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో అబ్ధిదారుల సమక్షంలో అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమం ద్వారా పిల్లలలో,మహిళలో పోషణ,ఆరోగ్య ప్రయోజనాలు, తెల్పడం కొరకు ఇట్టి కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం కొరకు ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి, సిడిపోవో మణెమ్మ,సూపర్ వైజర్లు షమీ%శీ%సుల్తానా ,ప్రతిభ, రెండు మండలాల అంగన్వాడి టీచర్లు, డిపిఎ ప్రశాంత్ డీఈవో మానస పాల్గొన్నారు.





## గంభీరావుపేట మండల వ్యాప్తంగా ఘనంగా ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ..

గంభీరావుపేట, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):

వ్యవసాయమార్కెట్ పరిధిలో జాతీయ జెండావిష్కరణ

గంభీరావుపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం బుధవారం రోజు మార్కెట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ముందుగా జాతీయ జెండాను ఎగరవేశారు తర్వాత చైర్మన్ విజయ మాట్లాడుతూ. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం తేదీ 09/12/2023న కొలువుదీరింది.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నది అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజిరెడ్డి, డైరెక్టర్లు పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

**ఎమ్మార్వో ఆఫీసులో జెండా ఆవిష్కరణ**

మండల పరిషత్ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో మారుతి రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తో పాటు ఎంపీడీవో రాజేందర్, ఏఎంసి చైర్మన్ కుమ్మిశెట్టి విజయ తిరుపతి, వివిధ పార్టీ నాయకులు వారి సిబ్బంది పాల్గొన్నారు..

**మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో**

మండల పరిషత్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎంపీడీవో రాజేందర్ ఎగురవేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఎమ్మార్వో మారుతి రెడ్డి వివిధ గ్రామాల కార్యదర్శులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

**గంభీరావుపేట గ్రామపంచాయతీలో**

గంభరావుపేట గ్రామపంచాయతీలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో వినీల్ రెడ్డి తో పాటు ఎమ్మార్వో ఏపీవో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



**బిజెపి ఆధ్వర్యంలో ..**

గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల అధ్యక్షుడు పూడ రమేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో ..**



గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



